RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం


www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 29 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 22 మంగళవారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఒసాకాలో జరిగిన ప్రతిష్ఠాత్మక ఎక్స్‌పో 2025


హైదరాబాద్ / నగరనిజం : తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణలో మరొక మైలురాయిగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్‌లో జరిగిన వరల్డ్ ఎక్స్‌పో 2025 వేదికగా రాష్ట్ర పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన ప్రతిష్ఠాత్మక ఎక్స్‌పో 2025 లో ముఖ్యమంత్రి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భాగస్వామిగా పాల్గొంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమయ్యారు. పెట్టుబడులకు రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను వారితో సుదీర్ఘంగా చర్చించారు.ఈ వేదికగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, వరల్డ్ ఎక్స్‌పో 2025లో భారతదేశం నుంచి మొట్టమొదటిగా పాల్గొన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఇది గర్వకారణమని తెలిపారు. తెలంగాణ – జపాన్ మధ్య ఉన్న చారిత్రక స్నేహ బంధాన్ని దీర్ఘకాలిక భాగస్వామ్యంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్తు ప్రణాళికలను రూపుదిద్దుకునే దిశగా కలిసి పనిచేయాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన పాలన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణకు పెట్టుబడులకు ఆకర్షణగా నిలుస్తున్నాయని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. “హైదరాబాద్‌కు రండి, మీ ఉత్పత్తులు ఇక్కడ తయారు చేయండి. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచ దేశాలకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోండి” అంటూ జపాన్ కంపెనీలను ఆహ్వానించారు.తెలంగాణ – జపాన్ మధ్య ఉన్న మంచి సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయానికి ఇది నాంది కావచ్చని అభిప్రాయపడ్డారు. తెలంగాణ, ఒసాకా, అంతర్జాతీయంగా మిగతా భాగస్వాములతో కలసి అద్భుత భవిష్యత్తును నిర్మిద్దామని ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో 30,000 ఎకరాల విస్తీర్ణంలో ‘ఫ్యూచర్ సిటీ’ నిర్మాణం జరుగుతోందని పేర్కొన్నారు. ఇది ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇందులో భాగంగా జపాన్‌కు చెందిన మరుబెని కార్పొరేషన్‌తో కలిసి ఒక ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల పొడవైన రీజనల్ రింగ్ రోడ్ , రేడియల్ రోడ్లు, ఔటర్ రింగ్ రోడ్ మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. అంతర్జాతీయ ఎగుమతుల కోసం సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ నది పునరుజ్జీవంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధికి జపాన్ నగరాలైన టోక్యో, ఒసాకాల శ్రేష్ఠమైన అనుభవాల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.., తెలంగాణ ఇప్పటికే ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని గుర్తుచేస్తూ, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల్లో పెట్టుబడులకు అనువైన వాతావరణం రాష్ట్రంలో నెలకొన్నదని వివరించారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేశ్ రంజన్ గారు మాట్లాడుతూ, నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా ‘యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ’ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇది ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

## ఈ నెల 27న చలో వరంగల్ సభను విజయవంతం చేద్దాం

- బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణలో నేతల పిలుపు-



కందుకూరు,ఏప్రిల్ 21 (నగరనిజం) : ఈ నెల 27 వ తేదీన వరంగల్ ఎల్కతుర్తి వద్ద నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ను సోమవారం కందుకూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల సామ నర్సింహారెడ్డి ఫంక్షన్ హాల్ లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డిలు ముఖ్యఅతిథిలుగా హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ యొక్క రజతోత్సవ సభ కనీవిని ఎరగని రీతిలో జరుగుతుందని ఈ సభతో తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వమే మరోసారి “శ్రీరామ రక్షా”అని తేటతెల్లం కాబోతుందని వారు అన్నారు.ఈ సభకు మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు మండలం నుండి పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివెళ్ళడం జరుగుతుందని అన్నారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చిన రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయం అని వారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే కరువు అని వారు ఎద్దేవా చేశారు.ప్రజలు ఇబ్బంది పడుతుంటే ముఖ్యమంత్రి,మంత్రులు విదేశాలకు టూర్లు తిరుగుతూ జల్సాలు చేస్తున్నారని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్లు పొట్టి ఆనంద్,పిట్టల పాండు,నర్సింహ,మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి,ఉపాధ్యక్షుడు దామోదర్ గౌడ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఇందిరా దేవేందర్,తాళ్ల కార్తీక్,సామయ్య,బొక్క దీక్షిత్ రెడ్డి,మాజీ సర్పంచులు జ్యోతిచంద్రశేఖర్,శ్రీనివాస్,శ్రీలతశ్రీహరి,సరళజంగయ్య,ఆర్.యాదయ్య,బాలకృష్ణ,జంగయ్య,నరేందర్,మాజీ ఎంపిటిసి లలితకుమార్,పార్టీ నాయకులు సుదర్శన్ రెడ్డి,రాంచందర్ నాయక్,గోవర్ధన్,జైపాల్,బండ నర్సింహ,శ్రీశైలం,బక్క రాజు,రామకృష్ణ,తేజ నాయక్,మహిపాల్ రెడ్డి,రమేష్,అంజద్,యాదయ్య,వెంకటేష్,గణేష్ గౌడ్,రవి,వీరేష్,ప్రభాకర్,అశోక్,రాజు,కుమార్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేదునూరు మోడల్ స్కూల్లో ప్రవేశం కోసం

### ఈనెల 27న అడ్మిషన్ పరీక్ష నిర్వహణ

- ప్రిన్సిపాల్ విష్ణుప్రియ



కందుకూరు,ఏప్రిల్ 21 (నగరనిజం) : మండల పరిధిలోని నేదునూరులోని తెలంగాణ మోడల్ స్కూల్లో 2025 -2026 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ పొందుటకు ఈనెల 27న అడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ విష్ణు ప్రియ ఒక ప్రకటనలో తెలిపారు.పాఠశాలలో 6వ తరగతిలో చేరుటకు ఉదయం10 గంటల నుండి 12 గంటల వరకు, 7వతరగతి నుండి 10వ తరగతిలో చేరుటకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ తెలియజేశారు. పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఈనెల 21 నుండి ఆన్ లైన్లో డౌన్లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.అభ్యర్థులు పరీక్ష సమయానికి 45 నిముషాల ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆమె సూచించారు.పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్,పరీక్ష ప్యాడ్,బాల్ పెన్నులు,వాటర్ బాటిల్ తమ వెంట తీసుకురావచ్చని అన్నారు.కాగా పాఠశాలలో చేరుటకు ఇదివరకు మార్చి 20 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## ప్రజల దాహార్తికిచలివేంద్ర కేంద్రాలతో మేలు

## పోచారం మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

- బి కే ఆర్ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో జోడిమెట్ల చౌరస్తా వద్ద చలివేంద్రం ఏర్పాటు
- ప్రారంభించిన ఘట్కేసర్ రైతు సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి




మేడిపల్లి,ఏప్రిల్21(నగరనిజం):: ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్ర కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయనిపోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డిఅన్నారు.ఈ మేరకుసోమవారంపోచారం మున్సిపల్ పరిధిలోనిజోడిమెట్లచౌరస్తావద్ద స్వర్గీయ బద్దం కృష్ణారెడ్డి,బద్దం బుచ్చిరెడ్డి బుచ్చమ్మ, బద్దం నర్సింహా రెడ్డిల జ్ఞాపకార్థం బి కే ఆర్ ఎంటర్ప్రైజెస్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన ఘట్కేసర్ రైతు సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తి రెడ్డి, బోయపల్లి కొండల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత నాలుగుసంవత్సరాలుగాజోడిమెట్లచౌరస్తాలోచలివేంద్రాన్నిఏర్పాటు చేస్తున్నామనితెలిపారు.ప్రజలకువేసవికాలంలో దాహార్తిని తీర్చేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామని అన్నారు.బోయపల్లి సత్తిరెడ్డిమాట్లాడుతూ... ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంఅభినందనీయమనిఅన్నారు.ప్రజలకువేసవికాలందృష్ట్యా త్రాగునీటిఇబ్బందులు లేకుండా రోడ్లపై,చౌరస్తాలలో, కాలనీలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుమందడి సురేందర్ రెడ్డి,నాయకులు కరుణాకర్ రెడ్డి,బద్దం జగన్మోహన్ రెడ్డి, సామల సందీప్ రెడ్డి, సామల కొండల్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,అముదాల శ్రీశైలం, సామల సత్తి రెడ్డి,జయసింహా రెడ్డి విజయ్ రెడ్డి,రిశిందర్ రెడ్డి,కమల్ కిషోర్, సందీప్,సుదీప్,కార్తిక్, వంశీ,రఘు, ప్రశాంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 68 ఫిర్యాదుల వెల్లువ

- సకాలంలో ఫిర్యాదులకు పరిష్కారం చూపాలి
- జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్




ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 (నగరనిజం) : ప్రజావాణి కార్యక్రమానికి 68 ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (68) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.రెవెన్యూ శాఖ -27, ఇతర శాఖలకు -41, మొత్తం (68) దరఖస్తులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జామియా మసీద్‌కు వచ్చే ఆదాయం చూపించాలి

- దేవరకద్ర జామియా మసిద్ ఆదాయ లెక్కలపై విలేకరుల సమావేశం నిర్వహించిన ముస్లిం సోదరులు



ఏప్రిల్ 21(నగరనిజం ప్రతినిధి):మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని జామియా మసీదు కు వచ్చే ఆదాయాన్ని మసీదు అధ్యక్షులు అంజాద్ అలీ,క్యాషియర్ కార్యదర్శి ఫారూఖ్ అలీ చూపించాలని దేవరకద్ర జామియా మసీద్ ముస్లిం సోదరులు కోరారు.సోమవారం దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని మసీదుకు సంబంధించిన మజీద్ షెటర్ల అద్దె పది సంవత్సరాల నుంచి వచ్చే ఆదాయం దాదాపు 80,90,లక్షలకు గాను,మసీద్ కమిటీ వారు 21,90,000 వేల రూపాయలు మాత్రమే లెక్క చూపడం జరిగిందని అన్నారు.మసీదుకు సంబంధించిన మిగతా ఆదాయాన్ని చూపించి మసీదు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.అదేవిధంగా పాత మజీద్ కమిటి ను రద్దుచేసి కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని గ్రామ పెద్దలు ఎంఏ పాషా,ఎండి హస్నుద్దిన్,ఎండి సిరాజ్, కోరారు.ఈ కార్యక్రమంలో హసీనుద్దీన్,పాషా,ఇమ్రాన్, ఇక్బాల్,సిరాజ్,ఫయాజ్,రియాజ్, జమాల్,సలీం,మునీర్,అజ్జు,ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పాలనలో - పరిపాలనలో - -ఎక్కడా కూడా వివక్షకు తావు లేదు-

- ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీకి వత్తాసు పలుకుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్, సమాజ్‌వాదీ, కమ్యూనిస్టులు
- మనం ప్రాతినిధ్యం వహిస్తున్న సమాజం కోసమా లేదా కేవలం ఒక కుటుంబం అధీనంలో ఉన్న రాజకీయ ప్రయోజనాల కోసమా
- హైదరాబాద్ లోని వక్ఫ్ ప్రాపర్టీలను గుంపులుగా ఆక్రమించిన వ్యక్తులెవరు?
- గత 50 ఏళ్లుగా ఆ లూటీ ఎవరి నాయకత్వంలో సాగింది
- ఎంఐఎం కార్పొరేటర్లు ఒక్కసారి ఆలోచించాలి
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ పిలుపు



హైదరాబాద్ ఏప్రిల్ 21 (నగరనిజం న్యూ స్) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశంలో ఎక్కడా వివక్షకు తావు లేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. ఆయన సోమవారం రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు."సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్" అనే నినాదంతో మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు స్వీకరించిందని, అన్ని వర్గాలకు సమానంగా అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వమిదని ఆయన పేర్కొన్నారు. మైనారిటీలకు విరుద్ధంగా ప్రభుత్వ విధానాలు ఉండవని స్పష్టం చేశారు.అయితే ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, బీఆర్ఎస్, కాంగ్రెస్, ఇతర పార్టీలు కూడా వాటికి వత్తాసు పలుకుతున్నాయని డాక్టర్ ప్రభాకర్ ఆరోపించారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధికి ఓవైసీ కుటుంబం ఎంతమాత్రం తోడ్పడలేదని విమర్శించారు.హైదరాబాద్ పాతనగరాన్ని గత 50 ఏళ్లుగా ఓవైసీ కుటుంబమే నియంత్రిస్తున్నా, పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడలేదని ఆయన పేర్కొన్నారు. వక్ఫ్ భూముల ఆక్రమణలో కూడా ఎంఐఎం నేతల పాత్ర ఉందని ఆరోపించారు. కేంద్రం వక్ఫ్ చట్టంలో చేసిన సవరణలు అమలవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు."ఒక చేతిలో లాఠీ, మరొక చేతితో వక్ఫ్ భూములను ఆక్రమించడమే వారి రాజకీయ విధానం," అంటూ ఓవైసీ కుటుంబంపై తీవ్ర విమర్శలు చేశారు. ముస్లింలలో పెరిగిన నిరుద్యోగం, నిరక్షరాస్యత, పేదరికానికి అసలు కారణం ఓవైసీ కుటుంబ పాలనే అని అభిప్రాయపడ్డారు.స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని, ఇది కేవలం ఓటింగ్ ప్రక్రియ కాదు, ఓ రాజకీయ కుటుంబం నడుపుతున్న రాజ్యాన్ని ముగించే అవకాశమని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేయని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎం పక్షాన పనిచేస్తున్నాయని ఆరోపించారు.కశ్మీర్ అభివృద్ధి, అయోధ్యలో రామమందిర నిర్మాణం, యూనిఫాం సివిల్ కోడ్ వంటి విషయాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజలు అంగీకరించారని గుర్తుచేశారు."ఇది సామాన్య ముస్లిం యువకుడి భవిష్యత్‌కు సంబంధించిన ఎన్నిక. రాజకీయ స్వార్థాల కోసం ముస్లింలను తప్పుదారి పట్టిస్తున్న ఓవైసీ కుటుంబానికి సమాధానం చెప్పే సమయం వచ్చింది. కార్పొరేటర్లు బహిష్కరణకోసం కాదు, చైతన్యంతో కూడిన నిర్ణయం కోసం ముందుకు రావాలి" అని డాక్టర్ ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎన్నిక పారదర్శకంగా జరగాలి



**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

ఇందిరమ్మ ఇండ్ల ఎన్నిక పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అధికారులను ఆదేశించారు. రాయకోడ్ గ్రామం( మండల) గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా కేటాయించాలని నిజమైన లబ్ధిదారుల ఎన్నిక జరగాలని అధికారులు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లో ఇల్లు కట్టుకోవడానికి ఖాళీ స్థలం ఉండి,వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు, వితంతువులకు, పేదవారికి నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి ఎ. జగదీష్, ఎంపిడిఓ షరీఫ్ ఆర్డిఓ రామ్ రెడ్డి, హౌసింగ్ డిఈ మరియు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం జిల్లా శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

- పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వాగతం పలికిన అర్చకులు మరియు అధికారులు.
- స్వామివారికి పూజలు చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.



ఖమ్మం: ఏప్రిల్ 21, ( నగర నిజం బ్యూరో):ఎమ్మెల్సీ కవితతో వెంట సీతారాముల వారి ఆశీస్సులతో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎం ఎల్ సి మాజీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు హరిప్రియ చంద్రావతి దిండిగడ్ల రాజేందర్ రామ్మూర్తి.దర్శనం అనంతరం శ్రీ లక్ష్మి తాయారమ్మ వారి ఆలయంలో వేద ఆశీర్వచనం ఇచ్చిన పండితులు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తా

- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
- ఎంపీ లాడ్స్ విధులతో మంజూరు చేసిన 8 ఫ్రీజర్ల అందజేత
- రోగుల సౌకర్యార్థం రెండు బోర్లు వేయించేందుకు హామీ





ఖమ్మం: ఏప్రిల్ 21, ( నగర నిజం బ్యూరో):ఖమ్మం: ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ అభివృద్ధికి, రోగుల సౌకర్యార్థం మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మార్చురీకి ఎంపీ లాడ్స్ నిధులు రూ.8 లక్షలతో కేటాయించిన 8 ఫ్రీజర్లను అందజేశారు. తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్ ను పరిశీలించారు.వైద్యాధికారుల విజ్ఞప్తి మేరకు స్పందించి.. రెండు బోర్లు వేయిస్తామని అభయమిచ్చారు. అనంతరం హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. వైద్య సిబ్బంది, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఫ్రీజర్ల కొరత ఉన్నట్లు తెలిసిందని మంత్రి సూచన మేరకు ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఏర్పాటు చేయించానని తెలిపారు. ఆస్పత్రి పాత భవనం స్లాబ్ పెచ్చులు ఊడుతున్నాయని మరమ్మతులకు నిధుల కేటాయింపు కోసం కృషి చేస్తానని అన్నారు. తాను, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల కలిసి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిని హాస్పిటల్ తనిఖీకి తీసుకొస్తామని అన్నారు. ఖమ్మం ఆస్పత్రికి ఎంతో పేరు ఉందని.. గతంలో మహబూబాబాద్, తదితర దూర ప్రాంతాల నుంచి కూడా రోగులు వచ్చే వారని తెలిపారు. వైద్య చికిత్స పై ఫిర్యాదులు అందుతున్నాయని, ఎలాంటి జాప్యం లేకుండా మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ డాక్టర్ బాబు రత్నాకర్ డాక్టర్ బి కిరణ్ ఉద్యోగ సంఘ నాయకులు నందగిరి శ్రీను, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు మిక్కిలినేని నరేందర్, ముస్తఫా, లింగాల రవికుమార్, మియా భాయ్, కాంపాటి వెంకన్న, మాజీద్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# 'యంగ్ స్కాలర్ న్యూరో సర్జన్' అవార్డ్ అందుకున్న డాక్టర్ రాజశేఖర్ కానూరి

**న్యూరో సర్జరీ లో ఉత్తమ ప్రతిభ.ఆలిండియా పరీక్షలలో టాప్ ఆరుగురి లో ఒకరు**



హైదరాబాద్ / నగరనిజం : ఏప్రిల్ 2 (నగరనిజం న్యూస్ )సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో న్యూరో సర్జరీ లో సూపర్ స్పెషాలిటీ చేస్తోన్న డాక్టర్ రాజశేఖర్ కానూరి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆలిండియా పరీక్షలలో టాప్ ఆరుగురి లో ఒకరిగా నిలిచి, అహ్మదా బాద్ టోరెంట్ ఫార్మా కంపెనీ వారి కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో 'యంగ్ స్కాలర్ న్యూరో సర్జన్' అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ కుటుంబ సభ్యులు, ఆత్మీయులు మరియు వెసో్ సేవా సంస్థ ట్రస్టీలు హర్షం వ్యక్తం చేశారు.రాజశేఖర్ భార్య డాక్టర్ కొవిద పంజాగుట్ట నిమ్స్ లో ప్లాస్టిక్ సర్జరీలో శిక్షణ పొందుతూ సూపర్ స్పెషాలిటీ విజయవంతంగా పూర్తి చేశారు. స్వర్గీయులైన డాక్టర్ రాజశేఖర్ తండ్రి కానూరి వివి సత్యనారాయణ హైదరాబాద్ ఆంధ్ర బ్యాంకు హెడ్ ఆఫీస్ లో అసిస్టెంట్ మేనేజర్ గా సేవలు అందించారు. రాజశేఖర్ తల్లి సత్యవతి గృహిణిగా బాధ్యతలు నెరవేర్చుతుండగా, అన్న కళ్యాణ్ చక్రవర్తి బెంగళూరులో కర్ణాటక బ్యాంకులో ఐటి మేనేజర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# -లయన్ ఇంటర్నేషనల్ డిస్టిక్ జోన్ చైర్ పర్సన్ గా ఎన్నికైన పోలోజు శ్రీనివాస్ చారి



చౌటుప్పల్ ఏప్రిల్ 21 (నగర నిజం) : లయన్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా చౌటుప్పల్ మున్సిపల్ విద్యానగర్ కు చెందిన పోలోజు శ్రీనివాసా చారి ఎన్నికయ్యారు. నల్గొండలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో లయన్స్ జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల ఈ ఎన్నికను ప్రకటించారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ లో 2015 లో శ్రీనివాస చారి సభ్యుడిగా చేరారు. ఇప్పటివరకు లైన్స్ క్లబ్ కోశాధికారిగా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పదవులు నిర్వహించారు. లయన్స్ డిసి మెంబర్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు.ప్రస్తుతం డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు.విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ సాంస్కృతిక కార్యదర్శిగా, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం డైరెక్టర్ గా, శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రధాన కార్యదర్శి గా ఎన్నికై వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో దేవి కేబుల్ నిర్వహిస్తూ కేబుల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఇంటర్నేషనల్ డిస్టిక్ జోన్ చైర్ పర్సన్ గా తనను ఎన్నిక చేసినందుకు డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్మోహన్ రేపాలకు, లయన్స్ సభ్యులందరికీ పోలోజు శ్రీనివాసాచారి కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీకి సన్మానం



చౌటుప్పల్ ఏప్రిల్ 21 (నగర నిజం) : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో రత్నానగర్ బేడ బుడగ జంగాల కాలనీలో కొత్తగా ఎన్నికైనటువంటి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ నీ మాజీ వార్డు సభ్యులు శ్రీ సీతారామ దేవస్థానం మాజీ ధర్మకర్త బీబీజే మునుగోడు అధ్యక్షుడు పస్తం గంగా రాములు మునుగోడు ప్రధాన కార్యదర్శి మాదని గోపాలు, మండల అధ్యక్షుడు తురుపాటి శంకరయ్య,శ్రీ సీతారామ దేవస్థాన ధర్మకర్త తురుపాటి నరసింహ కొత్తగా ఎన్నికైనమేంటి వ్యవసాయ మార్కెట్ కమిటీని బేడ బుడగ జంగాల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి బేడ బుడగ జంగాల ఉప కులాల తరఫున వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పస్తం యాదయ్య,పస్తం కృష్ణ, మాదని ఎల్లప్ప, పస్తం రాంబాబు, తూర్పాటి దశరథ,తురపాటి పెంటయ్య,తురుపాటి నరసింహ, పస్తం శ్రీను, తురపాటి నరసింహ, పస్తం కుమార్,తురుపాటి గోపి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సభను విజయవంతం చేద్దాం

## ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మద్దతుగా పిలుపు





దిల్‌సుఖ్‌నగర్ / నగరనిజం : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భాహిరంగ సభను ఏప్రిల్ 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న నేపథ్యంలో, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురుకుంట్ల అరవింద్ శర్మ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ఏర్పడిందని, కే.సీ.ఆర్ ఒక్కరే గులాబీ జెండా ఎత్తుకొని ఊరూరూ తిరిగి ప్రజలను సమీకరించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. పెండ్యాల నగేష్ మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కే.సీ.ఆర్ అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, అందువల్ల రాష్ట్ర ప్రజలు మళ్లీ కే.సీ.ఆర్ వైపు చూస్తున్నారని అన్నారు. రాబోయే రజతోత్సవ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుంచి సబితమ్మ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లాలని మురుకుంట్ల అరవింద్ శర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, సాజిద్, గొడుగు శ్రీనివాస్, కొంద్రు శ్రీనివాస్, మంత్రి రవీందర్ రావు, కంచర్ల శేఖర్, మహేందర్ రెడ్డి, శ్యాం గుప్తా, పెంబర్తి శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, జహీద్, జగన్, రహీం, శంకర్, వల్లూరు రమేష్, వీరస్వామి, కపిల్, అనురాధ, జయమ్మ, యాదమ్మ, బుజ్జిబాబు, ఇందిర, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**కొత్త చట్టంతో కార్యాలయల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం లేదు**

**రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**





మహేశ్వరం ఎప్రిల్ 21 (నగరనిజం) :భూ సమస్యలకు భూభారతి ద్వారా సత్వర పరిష్కారం దొరుకుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి (భూమి హక్కుల చట్టం -2025 ) పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ధరణి సమయంలో భూముల సమస్యలు పరిష్కారం జరగక రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కొత్త చట్టం భూ భారతి ద్వారా కార్యాలయాల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ చట్టంపై రైతులందరూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఆర్ఓఆర్ అప్డేషన్ చేసే అవకాశం లేదని, భూ భారతిలో అప్డేట్ చేసే అవకాశం ఉందని, మొఖా మీద ఉన్న రైతు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సవరణ చేసే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సక్సెసన్ విషయంలో సైతం ధరణిలో ఆప్డేషన్ కు అవకాశం లేదని, భూభారతిలో చేసుకోవచ్చని చెప్పారు. సక్సేషన్, మ్యుటేషన్ కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసిల్దారు విచారణ చేసి మ్యుటేషన్ చేయాలని, లేకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వే విషయంలో గతంలో అసైన్మెంట్ భూములు వివాదాలు ఉంటే వాటికి ధరణిలో పరిష్కారం లేదని, భూ భారతిలో టైటిల్ ఫ్లో చార్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాని ద్వారా మళ్ళీ సవరణ చేసి అసలు హక్కుదారులకు పట్టా ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. భూ భారతి చట్టం ద్వారా 90 శాతం రైతుల భూ సమస్యలను పరిష్కారం ఇక్కడే జరుగుతుందని, కేవలం 10 శాతం మాత్రం ఆర్డిఓ స్థాయిలో, కలెక్టర్ స్థాయిలో ఉంటాయని చెప్పారు. మొఖా మీద ఉన్న వారి పేర్లను ఖాతాలో ఎక్కించడం జరుగుతుందని, అన్ సైన్డ్ ఖాతాలు ఉంటే గతంలో ఉన్న పట్టా పాస్ బుక్ ఆధారంగా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన చట్టానికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి రైతులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి, మహేశ్వరం తహశీల్దార్ సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ సభవట్ కృష్ణ నాయక్ వైస్ చైర్మన్ యాదయ్య ఎంపీడీవో శైలజ రెడ్డి , ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఆర్డీ విద్యార్థికి జాట్ సినిమాలో అవకాశం

- దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చిత్రం
- బాలీవుడ్ నటుల సరసన నటించే చాన్స్





ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 ( నగరనిజం ) : తాజాగా విడుదలై హిట్ టాక్ ను సొంతం చేసుకున్న జాట్ సినిమాలో శ్రీరాముడి పాత్రతో అలరించిన రణవీర్ ఇబ్రహీంపట్నం సమీపంలోని సీతారాంపేట్ లో ఉన్న హెచ్ఆర్డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థి. ఈ పాత్ర కోసం దర్శకుడు గోపీచంద్ మలినేని ఆధ్వర్యంలో నిర్వహించిన ఆడిషన్లో వందలమంది విద్యార్థులు పాల్గొనగా, రణవీర్ మాత్రమే ఎంపికవడం విశేషం. రణవీర్ నటనతో పాటు తన డ్యాన్సింగ్ టాలెంట్‌తోనూ ప్రేక్షకులను మెప్పించాడు. బాలీవుడ్ నటులు సన్నీ డియోల్, రందీప్ హుడా, రెజీనా లతో కలిసి నటించే చాన్స్ లభించింది. ఈ విజయానికి ముఖ్య కారణంగా హెచ్ఆర్డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో డ్యాన్స్ టీచర్‌గా పనిచేస్తున్న ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ సత్యా మాస్టర్ కృషి ఎంతో ఉంది. వారి శిక్షణ, ప్రోత్సాహం వల్లే తనలోని ప్రతిభను పూర్తిగా వెలికితీసి, సినిమా ప్రపంచంలో అడుగుపెట్టగలిగాడు. ఈ సందర్భంగా హెచ్ఆర్డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ యాజమాన్యం, టీచర్లు, విద్యార్థులు రణవీర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- పెండింగ్ భూసమస్యలకు భూభారతి ద్వారా సత్వర పరిష్కారం
- భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- కొత్త చట్టంతో 30 రోజుల్లోనే సక్సేషన్, మ్యుటేషన్
- ఇబ్రహీంపట్నంలో భూభారతిపై అవగాహన సదస్సు
- పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ చామల, ఎమ్మెల్యే మల్ రెడ్డి





ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 ( నగరనిజం ) : సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న భూసమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం దొరుకుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి (భూమి హక్కుల చట్టం -2025) పై స్థానిక శాస్త్ర గార్డెన్ లో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ సీ నారాయణరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ధరణి సమయంలో భూముల సమస్యలు పరిష్కారం జరగక రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కొత్త చట్టం భూ భారతి ద్వారా కార్యాలయాల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ చట్టంపై రైతులందరూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఆర్ఓఆర్ అప్డేషన్ చేసే అవకాశం లేదని, భూ భారతిలో అప్డేట్ చేసే అవకాశం ఉందని కల్పించినట్లు వివరించారు. మొఖా మీద ఉన్న రైతు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సవరణ చేసే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సక్సెసన్ విషయంలో సైతం ధరణిలో ఆప్డేషన్ కు అవకాశం లేదని, భూభారతిలో చేసుకోవచ్చని చెప్పారు. సక్సేషన్, మ్యుటేషన్ కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసిల్దారు విచారణ చేసి మ్యుటేషన్ చేయాలని, లేకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వే విషయంలో గతంలో అసైన్మెంట్ భూములు వివాదాలు ఉంటే వాటికి ధరణిలో పరిష్కారం లేదని, భూ భారతిలో టైటిల్ ఫ్లో చార్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాని ద్వారా మళ్ళీ సవరణ చేసి అసలు హక్కుదారులకు పట్టా ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. భూ భారతి చట్టం ద్వారా 90 శాతం రైతుల భూ సమస్యలను పరిష్కారం ఇక్కడే జరుగుతుందని, కేవలం 10 శాతం మాత్రం ఆర్డిఓ స్థాయిలో, కలెక్టర్ స్థాయిలో ఉంటాయని చెప్పారు. మొఖా మీద ఉన్న వారి పేర్లను ఖాతాలో ఎక్కించడం జరుగుతుందని, అన్ సైన్డ్ ఖాతాలు ఉంటే గతంలో ఉన్న పట్టా పాస్ బుక్ ఆధారంగా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సులో అర్బన్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, రైతు కమిషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి, టీజీకాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, ఆర్డీవో అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక మధుసూదన్ రెడ్డి, గుర్నాథ్ రెడ్డి, ఆదుబట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్లు భాస్కర చారి, కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసి శేఖర్ గౌడ్, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.







**మెదక్ బ్యూరో /నగర నిజం: టేక్మాల్ : మండలం ఎల్లుపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్, రవీంద్ర నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్.**

# శాంతి భద్రతలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు
- పట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ
- రికార్డుల పరిశీలన.. సీసీ కెమెరాల నిర్వహణపై ఆరా




ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 ( నగరనిజం ) : శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పోలీసులకు సూచించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను కమిషనర్ సుధీర్ బాబు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను ఏసీపీ కేపీవీ రాజుతో కలిసి సమీక్షించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ.. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో, పట్టణాల్లో, విధుల్లో డ్రగ్స్, గంజాయిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీ వెంట ఏసీపీ కేపీవీ రాజు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ చేసిన కృషి ఫలితమే మారుమూల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ బ్యూరో/ నగర నిజం, 21 ఏప్రిల్ 2025 సోమవారం టేక్మాల్ మండలం ఎల్లుపేట గ్రామంలోనూతనంగా ఏర్పాటైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో కలియతిరిగి వైద్య సేవలు , వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య పరంగా విద్యాపరంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సలహాలు సూచనలు మార్గదర్శికంగా పనిచేస్తున్నాయని తద్వారా వైద్య సేవలు విస్తృతం పరిచి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు ఆందోల్ కాన్స్టెన్సీ అల్లాదుర్గ్ రేగోడు చాలా వెనుకబడిన ప్రాంతాలుగా ఉంటాయని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్నారని ఇంతకుముందు వైద్య సేవలు పొందడానికి సదూర ప్రాంతాలకు వెళ్లి ప్రజలు ఇబ్బంది పడే వారిని ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందని 20వేల జనాభా ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసుకోవడం ప్రజలకు వైద్య సేవలు ఎంతో మెరుగుపడతాయి అన్నారు. సబ్ సెంటర్ ను అప్ గ్రేడ్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు ప్రస్తుతం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనిచేస్తుందని రాబోవు రోజుల్లో 24 గంటలు పనిచేసే ఆరోగ్య కేంద్రం వస్తుందన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటైన మొదటి రోజే పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించడం మౌలిక వసతులు కల్పించడం పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ సేవలను కలెక్టర్ కొనియాడారు. ఆరోగ్య కేంద్రాన్ని సక్సెస్ గా రన్ చేయడానికి బాధ్యతగా తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, మెడికల్ సిబ్బందిని ఆదేశించారు. మన జిల్లాకు వైద్య ఆరోగ్యశాఖ పరంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని రాష్ట్రం మొత్తంలో మన జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, గణనీయమైన వైద్య సేవలు, వైద్య సిబ్బంది సమయపాలనలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. మొత్తం రాష్ట్రంలోనే సంచలన సృష్టించే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రూపుదిద్దుకోవడానికి వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు కృషి ఎంతో ఉన్నదని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ, వైద్యాధికారులు సిబ్బంది బయటకు వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్ ద్వారా తెలియపరిచేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో సమూలమైన మార్పులు మన జిల్లా నుంచి ప్రారంభం కావడం దీనికి ప్రత్యేకంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగాన్ని మార్గదర్శికంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సూచనలు సలహాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని కలెక్టర్ చెప్పారుఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీంద్ర నాయక్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు సృజన, అనిలా, హరి ప్రసాద్, వైద్యాధికారిని హర్షిత,సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బాకారం రైతులు



మొయినాబాద్,21(నగర్ నిజం): గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్లో రైతులకు స్వేచ్ఛగా అమ్ముకునేందుకు అవకాశం కల్పించాలని గుడిమల్కాపూర్ రైతు సంఘం అధ్యక్షులు కొమ్మిడి ధశరదొడ్డి రైతులతో కలిసి చైర్మన్ తలారి మల్లేష్, వైస్ చైర్మన్ చంద్రశేఖర్లను కోరారు. సోమవారం మండల పరిధిలోని బాకారం గ్రామానికి చెందిన కూరగాయాల రైతులతో కొమ్మిడి ధశరథ్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్లు కలిసి తలారి మల్లేష్కు వినతిపత్రం ద్వారా తెలిపారు. ప్రస్తుతం గుడిమల్కాపూర్ కూరగాయాల మార్కెట్లో రైతులు తెచ్చిన వాటిని హెూల్సేల్గా అమ్మాలని నిబంధనలను ఏర్పాటు చేయడం రైతులకు నష్టం కలుగుతుందని వివరించారు. రైతులు పండించే పంటలు హెూల్సేల్తో పాటు స్వేచ్ఛగా అమ్ముకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. దీంతో ఆయన దీనిని పరిశీలిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రవీందర్రెడ్డి, కిష్టయ్య, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, మోహన్రెడ్డి, లక్ష్మారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తున్న మోడీ సర్కార్ - సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

- సీబీఐ, ఈడీ మోడీకి జేబు సంస్థలుగా మారాయని ధ్వజం
- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మూసీ సుందరీకరణ పనులను భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వాలని నారాయణ డిమాండ్
- శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ వేదికగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కామ్రేడ్ నారాయణ
- ఎర్రజెండాల తో కదం తొక్కిన భవన నిర్మాణ కార్మికులు







రాజేంద్రనగర్, ఏప్రిల్ 21(నగరనిజం ప్రతినిధి):నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కే.నారాయణ ఆరోపించారు.సీబీఐ, ఈడీ వంటి వ్యవస్థలు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి జేబు సంస్థలుగా మారాయని ఆయన విమర్శించారు. మరోవైపు నరేంద్ర మోడీ సారధ్యంలో రాజ్యాంగానికి పెనుముప్పు పొంచి ఉందని నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ వేదికగా ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరగనున్న ఈ మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలోమాట్లాడిన నారాయణ.... నరేంద్ర మోడీ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ వ్యవస్థలన్నీ ఒక్కొక్కటిగా నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ సవరణ పేరుతో మోడీ ప్రభుత్వం రాజ్యాంగ స్వరూపాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికే రాష్ట్రపతి స్టేటస్ ను తగ్గించిన మోడీ ప్రభుత్వం.... తాజాగా న్యాయవ్యవస్థ లో జోక్యం చేసుకుంటోందని విమర్శించారు. బాధ్యత గల ఉపరాష్ట్రపతి హెూదాలో ఉన్న జగదీష్ ధన్కడ్ దేశ సర్వోన్నత న్యాయస్థానం పై అనుచిత వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై సీబీఐ,ఈడీ కేసులు నమోదు చేయిస్తూ వేధిస్తున్నారని, మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలికే వారి జోలికి వెళ్లడం లేదని నారాయణ విమర్శించారు.

**•రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం ఏంటీ ? నారాయణ ఫైర్**

గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చేస్తోందని నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాలకు అధికంగా నిధులు కేటాయిస్తున్న మోడీ ప్రభుత్వం.... ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో మొండి చేయి చూపుతోందని ఆయన ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో మోడీ ప్రభుత్వ సవతి తల్లి ప్రేమను నిరసిస్తూ దేశవ్యాప్తంగా మోడీ హటావో... దేశ్ కో బచావో అనే నినాదంతో ఆందోళనలు కొనసాగిస్తున్నట్లు నారాయణ ప్రకటించారు. ఇప్పటికే మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకమవుతున్నాయని ఆయన వెల్లడించారు. దాగుడు మూతలు ఆడకుండా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తరహాలో కేసీఆర్ కూడా ఒక నిర్దిష్ట వైఖరిని ప్రకటించాలని నారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శిఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుఆందోజు రవీంద్ర చారి, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప కార్యదర్శి ఎం నరసింహ, ప్రధాన కార్యదర్శిగన్న అరపు రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుప్రవీణ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపల్లా దేవేందర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శికే రామస్వామి,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడుసామిడి శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు ఎస్ మల్లేష్, హరి సింగ్ నాయక్, ఎం శ్రీను నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు దాసరి ప్రసాద్, సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎన్నిక పారదర్శకంగా జరుగాలి జిల్లా కలెక్టర్ క్రాంతి

- రైతుల భూ సమస్యలను తక్షణ పరిష్కారమే భూ భారతి చట్టం
- వ్యక్తికి ఆధార్ భూమికి భూదార్: కలెక్టర్ క్రాంతి వల్లూరి






రాయికోడ్ ఏప్రిల్: 4 నగరనిజం ప్రతినిధి శ్రీను ఇందిరమ్మ ఇండ్ల ఎన్నిక పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా రాయకోడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా కేటాయించాలని నిజమైన లబ్ధిదారుల ఎన్నిక జరగాలని అధికారులు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లో ఇల్లు కట్టుకోవడానికి ఖాళీ స్థలం ఉండి,వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు, వితంతువులకు, పేదవారికి నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అధికారులకు సూచించారు..అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి– 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం రాయికోడ్ మండలంలోని ఓ ప్రైవేట్ ఫంక్షనల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు, వేర్వేరుగా ఆర్డిఓ రామ్ రెడ్డి తాహసిల్దార్ విజయ్ కుమార్, సంబంధిత అధికారులు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందనితెలిపారు. సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు.జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు.సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్న వారికె పట్టాలు ఇవ్వాలని, సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని ,భూభారతి పై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని చెప్పారు. మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనిని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.వ్యక్తికి ఆధార్ లాగా భూమికి భూదార్ ను ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, రాయికోడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్, భాస్వరాజ్ పాటిల్, బిసి కేదార్నాథ్ పటేల్, పంచాయితీ కార్యదర్శి శివశంకర్ సంక్షేమ శాఖ అధికారి జగదీష్ , తహసీల్దార్ విజయ్ కుమార్, గిర్దవరి శ్రీకాంత్, ఎంపీడీఓ షరీఫ్, గృహ నిర్మాణ శాఖ అధికారి, మండల వ్యవసాయ అధికారి సారిక, రెవెన్యూ సిబ్బంది సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేత.

మోయినాబాద్,21(నగర్ నిజం): చెట్ల కొమ్మలు కట్టింగ్ పనుల కారణంగా ముర్తుజాగూడ మరియు విజయనవ్య 11కె.వి. ఫీడర్లలో 21.04.2025న ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు, అలాగే అమ్డాపూర్ 11కె.వి. ఫీడరులో మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.ఈ ప్రక్రియ వల్ల ప్రభావిత ప్రాంతాలు:అమ్డాపూర్, ముర్తుజాగూడ, ప్రతీకవాదం, నజీబ్‌నగర్ ,పై గ్రామాలకు చెందిన అన్ని ఫామ్‌హౌస్‌లు దయచేసి వినియోగదారులు ఈ తాత్కాలిక అసౌకర్యానికి సహకరించగలరు. బానోత్ హము, ఎ.ఇ ఆపరేషన్, మోయినాబాద్ సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9440813099

# ప్రజల సొమ్ముతో విదేశీ యాత్రలు ఆపండి - సీపీఐ నారాయణ-

- మోడీని చూసి ముఖ్యమంత్రులంతా విదేశీయాత్రలు చేస్తున్నారని మండిపడ్డ నారాయణ
- సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు మానుకోవాలని సూచన
- మూసీ సుందరీకరణ ప్రాజెక్టును భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వాలని నారాయణ సూచన



రాజేంద్రనగర్, ఏప్రిల్ 21(నగరనిజం ప్రతినిధి):ప్రజల సొమ్ముతో విదేశీ యాత్రలు సాగించే పద్ధతికి ముఖ్యమంత్రులు స్వస్తి పలకాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోడీ అనునిత్యం విదేశీ యాత్రలు చేస్తుండడంతో ఇప్పుడు ముఖ్యమంత్రులు సైతం ఇదే బాటలో నడుస్తున్నారని ఆయన విమర్శించారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టుబడులక పేరుతో విదేశీ పర్యటనలు చేయడం మానుకోవాలని నారాయణ సలహా ఇచ్చారు. సోమవారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో పర్యటించిన కామ్రేడ్ నారాయణ.....మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన నారాయణ.... ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు తొంగి చూస్తుంటే మన ముఖ్యమంత్రులు విదేశాల్లో పర్యటిస్తుండడం విడ్డూరంగా ఉందని నారాయణ విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక తరచూ విదేశీ పర్యటనలు చేయడం పరిపాటిగా మారిందని, ఈ నేపథ్యంలోని ముఖ్యమంత్రులు సైతం మోడీ బాటలో పయనిస్తున్నారని నారాయణ దుయ్యబట్టారు. విదేశీ పర్యటనల వల్ల ప్రజల సొమ్ము దుర్వినియోగం కావడం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.

**• మూసీ సుందరీకరణ ప్రాజెక్టును భవన నిర్మాణ కార్మికులకు అప్పగించండి -నారాయణ**

మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ ప్రాజెక్టులు విదేశీ సంస్థలకు కాకుండా రాష్ట్ర భవన నిర్మాణ కార్మికులకు అప్పగించాలని నారాయణ డిమాండ్ చేశారు. దుబాయ్ లోని బుర్జు ఖలీఫా భవనం నుండి మొదలుకొని దేశంలోని చారిత్రక భవనాల నిర్మాణంలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని నారాయణ గుర్తు చేశారు. ఈ తరుణంలో మూసీ సుందరీకరణ ప్రాజెక్టు పనులను భవన నిర్మాణ కార్మికులకు అప్పగించి చూడాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డికి సలహా ఇచ్చారు. మీడియా సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఏఐటీయూసీరంగారెడ్డి జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం నరసింహ, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప కార్యదర్శి గన్నారపు రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, ఉప కార్యదర్శి కే రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సామిడి శేఖర్ రెడ్డి, సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రా గిరి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# సీతారాంపేట్ హనుమాన్ దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ ఆహ్వానం



- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి...
- ఆలయ చైర్మన్ దొరశెట్టి భీమ లింగం

నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 21::: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ పరిధిలోని సీతారాంపేట్శ్రీ హనుమాన్ దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణా స్వీకారోత్సవ కార్యక్రమం తేదీ 23-04-2025న బుధవారం మధ్యాహ్నం 12:30 ని.. లకు ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో సీతారాంపేట్ హనుమాన్ దేవాలయ నూతన చైర్మన్గా దొరసట్టి భీమ లింగం, ఎం. నర్సింలు, బి.మంజుల, విశ్వనాథ్, బి.నర్సింలు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమానికి నాయకులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ఇతర దేవాలయ చైర్మన్లు, డైరెక్టర్లు అందరూ పాల్గొనగలరు.

# రాజపేట లో వరి కొనుగోలు కేంద్రాలను - రైస్ మిల్లును అకస్మాత్తుగా తనిఖీ చేసిన

- కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులకు ఇబ్బంది కలిగించి నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా : నగర నిజం ఏప్రిల్ 22 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు) వనపర్తి జిల్లా పరిధిలోని సోమవారం నాడు ఓరి కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లును అకస్మాత్తుగా తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్ కేంద్రాల దగ్గర మిల్లర్ దగ్గర ఈ విధంగా సూచిస్తుంది నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి కొనుగోలు చేసి ఇవ్వాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదేనని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం సాయంత్రం కొత్తకోట, రాజ పేట వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో వచ్చిన వడ్లు, తేమ శాతం, నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. వడ్లలో తాలు, గడ్డి అధికంగా కనిపించడంతో పెడస్టల్ ఫ్యాన్, పాడి క్లీనర్ ద్వారా శుభ్రం చేసి కొనుగోలు చేయాలని సెంటర్ ఇంచార్జీలను ఆదేశించారు. నిర్ణీత నమూనాలో రిజిస్టర్లు నిర్వహించాలని, వచ్చిన వడ్ల వివరాలు, తేమ శాతం తేదీల వారిగా నిర్వహించాలని సూచించారు. సరసమైన సగటు నాణ్యత నిబంధనలు పాటించి వరి కోతలు చేసేవిధంగా వ్యవసాయ విస్తీర్ణాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్ల నుండి నాణ్యమైన ధాన్యం అడుగుతున్నప్పుడు మిల్లర్లకు వడ్లు సైతం అదే నాణ్యతతో ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రాజపేట కొనుగోలు కేంద్రంలో సరైన వసతులు లేకపోవడం, రిజిస్టర్లు సరిగ్గా నిర్వహించకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దొడ్డు రకం, సన్న రకం కొనుగోలు కేంద్రాలు వేరు వేరు గా నిర్వహించాలని, శిక్షణ పొందిన వారే సెంటర్ ఇంచార్జిగా ఉండాలని ఆదేశించారు. రైతుల నుండి సేకరించిన వడ్లను మిల్లు ఆడించి సకాలంలో తిరిగి ఎఫ్.సి.ఐ కి అప్పగించాలి సోమవారం నాడు ఉదయం అమరచింత కొనుగోలు కేంద్రం నుండి రాజనగరంలోని రాఘవేంద్ర ఇండస్ట్రీ కి వడ్లను తరలించగా సాయంత్రం కలెక్టర్ రైస్ మిల్లును సందర్శించారు. మిల్లులో ఇరోజు వచ్చిన వడ్లను మిల్లు ఆడిస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. క్వింటాలు వడ్లకు ఎన్ని కిలోల బియ్యం వస్తుంది, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని మిల్లరు యజమానిని అడిగారు. స్పందించిన మిల్లరు నరేందర్ అక్కడే ఉన్న పోర్టబుల్ టెస్ట్ మిల్లర్ యంత్రం ద్వారా 100 గ్రాముల వడ్లను మిల్లింగ్ చేయగా 67 గ్రాముల బియ్యం వచ్చింది. ఇది చాలా మంచి నాణ్యమైన బియ్యమని, వడ్లు చాలా బాగున్నాయని మిల్లరు వివరించారు. చాలా సార్లు తాలు, మట్టి, గడ్డి ఎక్కువగా ఉన్న వడ్లు వస్తుంటాయని, నాణ్యమైన వడ్లు అందిస్తే బియ్యం సైతం నాణ్యమైంది అందిస్తామని కలెక్టర్ ను వివరించారు. జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- 200ల మందికి వైద్య పరీక్షలు,మందులు పంపిణీ

**వినాయక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్వహకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ ::::వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వినాయక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్వహకులు, తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ అన్నారు. ఆదివారం పాత తాండూరు 14వ వార్డులోని అంబేద్కర్ పార్కులో వినాయక ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ బోంబీనా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరంలో భాగంగా ఆస్పత్రి వైద్యులు , పేదలకు జ్వరం, బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి.. సుమారు 200ల మందికి మందులు పంపిణీ చేశారు. అనంతరం వర్యా విఠల్ నాయక్ మాట్లాడుతూ.. పేదలకు వైద్య సేవలు అందించడం కోసమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. మాజీ కౌన్సిలర్ బోంబీనా మాట్లాడుతూ.. ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజు, విజయ్ కుమార్ , ఆకాంక్ష, శ్రీలత, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బిఓఎల్ సిఇఓను మర్యాదపూర్వకంగా కలిసిన...

- సీతారాం పేట్ హనుమాన్ దేవాలయ నూతన పాలకవర్గం చైర్మన్ దొరశెట్టి భీమలింగం



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 21:వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ పరిధిలోని సీతారాం పేట్ హనుమాన్ దేవాలయ నూతన పాలక వర్గం చైర్మన్ దొరశెట్టి భీమలింగం, సభ్యులతో ఆర్బిఓఎల్ సిఇఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బి. నర్సిములు, నాయకులు నార జైపాల్ రెడ్డి, నరేందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లను నివాస ప్రాంతాల నుంచి తొలగించాలని కోరిన నవల్గా గ్రామవాసులు





- ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు

నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 21::::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం నవాల్గ గ్రామ మహేందర్ కాలనీ పరిధిలోని విద్యుత్ కేంద్రం నుండి ఉన్న 11 కేవి విద్యుత్ వైర్లను తొలగించాలని నవల్గా గ్రామ వాసులు కోరుతున్నారు. గత కొన్నేలుగా ఈ విద్యుత్ 11 కెవి వైర్లు ఉన్న కారణంగా ఎండాకాలం, వాన కాలంలో గాలి దుమారంలో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని ప్రజలుఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు 11 కేవీ విద్యుత్ నివాస ప్రాంతాల ఇండ్ల పైనుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇచ్చిన హయాంలో ఇళ్ళు ప్రస్తుతం 11 కెవి వైర్లు కింద ఉన్నాయని, వెంటనే అధికారులు స్పందించి 11 కె.వి వైర్లను ఊరి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# ప్రతీ మత్స్య సోసైటికి రూ. 10 లక్షలు ఇవ్వాలి

- ఉచిత చేప పిల్లలకు బదులుగా నగదు బదిలీ చేయాలి
- 50 ఎళ్లు నిండిన మత్స్యకారులకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలి
- తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం వికారాబాద్ ఆధ్వర్యంలో మత్స్య శాఖ జిల్లా అభివృద్ధి అధికారి వెంకటయ్యకి వినతిపత్రం అందజేత



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 21:::తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం వికారాబాద్ జిల్లా ముఖ్యుల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బని బసయ్య అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా హాజరైనారు. మే 15న జరిగే మత్స్యకారుల మహా ధర్నా కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 151 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయని.. 5300 మంది సభ్యులు ఉన్నారు. కానీ వారి బాగోగులు చూడాల్సిన పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని మత్స్య కారుల చెరువులు, కుంటల కబ్జాలు, కాలుష్యం,డ్రనేజీ నీరు చెరువుల్లోకి రాకుండా చేయాలని,కరువులో చెరువులు,కుంటల లీజులు,రద్దు చేయాలని, ఉచిత చేప పిల్లల బదులుగా సోసైటిల బ్యాంకులో నగదు జమచేయాలని, 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు పించన్లు ఇవ్వాలని , ఎన్ సి డి సి,ఎన్ ఎఫ్ డి బి స్కీమ్ కొనసాగించి 90శాతం సబ్సిడితో రుణాలు ఇవ్వాలని, వికారాబాద్ జిల్లా కేంద్రంలో రూ.కోటితోనూతన టెక్నాలజీతో చేపల మార్కెట్ నిర్మించాలని, చనిపోయిన చేపలకు ఇన్సూరెన్స్ ఇవ్వాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. మత్స్య శాఖ జిల్లా అభివృద్ధి అధికారి వెంకటయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బాని బసయ్య, జిల్లా నాయకులు పూలగాజుల జంగయ్య, ఆర్.అనంతి, చెక్కల సాయిబ్రామ్, మల్లేష్, కోట్పల్లి సొసైటీ కార్యదర్శి సత్యనారాయణరమేష్, గోవింద్, రాములు, నర్సింహులు, అంబాదాస్, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో కుమ్మరి కుంట



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్:-మాసాయిపేట శివారులో ఏర్పాటు చేసిన హల్ది గోల్డ్ కౌంటి వెంచర్ లోని కుమ్మరి కుంటలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి చదును చేస్తుండగా, గ్రామస్థుల నుండి అందిన ఫిర్యాదు మేరకు మాసాయిపేట తాసిల్దార్ జ్ఞానజ్యోతి సమక్షంలో వెల్దుర్థి డిప్యూటీ సబ్ ఇంజనీర్, రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ అధికారులు సోమవారం సంయుక్తంగా సర్వే నిర్వహించారు. కుమ్మరి కుంటలో అక్రమ తవ్వకాలు జరిపి త్రవ్విన భూమిని గోల్ఫ్ కౌంటి తరలించినట్లు తెలిపారు. ఇట్టి శిఖం గురించి మండల సర్వేయర్ తెలుపుతూ సర్వే నెంబర్ 827 లో ఇప్పటికే సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. సర్వే నెంబర్ 827 పట్టా భూమి అయినప్పటికీ సర్వే నెం. 827 పార్ట్ శిఖం కిందకు వస్తుందన్నారు. కుమ్మరి కుంట భూమి ఎఫ్టీఎల్ శిఖం కిందకు వస్తుందని, త్వరలోనే హద్దులు ఏర్పాటు చేసి, శిఖం భూమిలో అక్రమ తవ్వకాలు చేపట్టిన వారు, అట్టి శిఖం కుంటను యథావిధిగా చేయాలని, త్వరలోనే నోటీసులు జారీ చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

# వరంగల్ ఎల్కతుర్తి బిఆర్ఎస్ రజితోత్సవ సభకు భారీ ఎత్తున తరలి రావాలి: గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



మెదక్ బ్యూరో/ నగర నిజం: తెలంగాణ రాష్ట్ర సాధనకై 2001లో తెలంగాణ రాష్ట్ర సమితిని ప్రారంభించి 14 సంవత్సరాలు రాష్ట్రానికి పోరాటం చేసి పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు అనేక పథకాలు తోపాటు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషిచేసిన బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో లేకపోయినా ప్రజల్లో మనమే ఉన్నామని అదే ధైర్యంతో స్థానిక ఎన్నికలలో అన్ని స్థానాలు గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త సైనికుల్ల పనిచేసే విదంగా కృషి చేయాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తెలిపారు. మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రజిత ఉత్సవం వేడుకలను వరంగల్లో ఈ నెల 27న జరిగే సన్నాహక సమావేశానికి ప్రతి గ్రామంలో నుండి కనీసం 100 మంది కార్యకర్తలు నాయకులు రావడానికి కృషి చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలోని బస్సులను ఏర్పాటు చేస్తున్నామని ప్రతి పదిమందికి ఒక స్థానిక నాయకుడు బాధ్యతలు తీసుకోవాలని వేసవికాలం ఉన్నందున అనారోగ్యంతో బాధపడుతున్న వారిని మహిళలను తీసుకురావద్దని సూచించారు. అధికారంలో లేకున్నా కొందరు నాయకులు అప్నా టైగర్ అంటూ కొందరు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ వారిపై కక్ష సాధింపు చేస్తున్నారని నాయకులు కార్యకర్తలు సంయమనం పాటించాలని అన్నారు. అధికారం లేకపోయినా ప్రజల్లో మనమే ఉన్నామని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ని కష్టాలు పడుతున్నారు ఎన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి ప్రత్యక్షంగా చూస్తున్నారని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి 3000 బస్సులతో 20,000 మందిని వరంగల్ సభకు తరలించనున్నట్లు ఆయన చెప్పారు .వరంగల్ సభ తర్వాత గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు రెండు మండలాల ప్రజలతో కెసిఆర్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కేసిఆర్ అందుకు అంగీకరించారని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన నాయకుడు గాజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ప్రసంగం పూర్తయ్యేంతవరకు అక్కడే ఉండాలని సూచించారు రైతులకు అండగా ఉండి ఆత్మహత్యల నివారణకు రైతు బీమా పథకం రైతుబంధు ధాన్యం కొనుగోలు కేంద్రాలు వంటి అనేక పథకాలు ప్రారంభించామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇతర పార్టీల లాగా కాకుండా పార్టీ కార్యకర్తలు నాయకులు నియోజకవర్గం లో 352 మంది చనిపోతే ఒక్కో వ్యక్తికి రెండు లక్షల రూపాయలు పార్టీ బీమా అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ పొట్టోళ్ళ వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి యాదవ రెడ్డి ప్రతాప్ రెడ్డి సమక్షంలో చేరారు వారికి బీఆర్ఎస్ కండువాలను వేసి స్వాగతం పలికారు. పార్టీ మీకు అండగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పురం నవనీత రవి, శేఖర్ గౌడ్ మనోహరాబాద్ సీనియర్ నాయకులు పొట్టోళ్ళ వెంకట్ గౌడ్, మగ్య నాయక్ , రతన్ లాల్,అర్జున్ ,నరేష్, బాలకృష్ణ, ఉదయ్ రంజన్ గౌడ్, అనంతరెడ్డి, రేణు కుమార్ , వెంకటేశం, బిక్షపతి, శ్రీనివాస్, మాధవరెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అద్దె పేరుతో భవనం తీసుకున్నారు.... అద్దె అడిగితే భవనం మాదంటున్నారు - సీవీబి చారీ

- శంషాబాద్ లో రెయిన్ బో టవర్స్ హెూటల్ యజమానుల నిర్వాహకం
- శంషాబాద్ అర్జీఐఏ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసిన బాధితులు
- హెూటల్ నిర్వాహకులు బాసిత్, షోహెబ్ పై కేసు నమోదు - సీఐ బాలరాజు







రాజేంద్రనగర్, ఏప్రిల్ 21(నగరనిజం ప్రతినిధి):అద్దె పేరుతో తమ భవనాన్ని లీజుకు తీసుకున్న హెూటల్ యజమానులు అద్దె అడిగితే భవనం తమది అంటున్నారని ఓ బాధితుడు శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులను ఆశ్రయించాడు. భవనాన్ని అద్దెకు ఇచ్చిన పాపానికి హెూటల్ నిర్వాహకులు ఏకంగా తమ ఆస్తిని కాజేయాలని చూస్తున్నారని బాధితుడు సీవీబీ చారీ సోమవారం నాడు శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో రంగం లోకి దిగిన పోలీసులు రెయిన్ బో టవర్స్ హెూటల్ నిర్వాకులు బాసిత్, షోహెబ్ పై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ ఘటన శంషాబాద్ లో సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళితే.... శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు తో పాటు బాధితుడు సీవీబీ చారీ కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు.... పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ జామై ఉస్మానియా ప్రాంతం లలితా నగర్ ప్రాంతానికి చెందిన సీవీబీ చారీ గతంలో ఎల్ఐసి సంస్థలో డెవలప్మెంట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించి రిటైర్మెంట్ తీసుకున్నారు.అయితే రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ వద్ద హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిని ఆనుకొని రెయిన్ బో హెూటల్స్ యజమానులైన అన్వర్, బాసిత్ కు సుమారు 435 గజాల స్థలంలో హెూటల్ భవనం ఉంది. అయితే ఈ హెూటల్ భవనం పై అన్వర్, బాసిత్ కుటుంబ సభ్యులు బ్యాంకులో రుణం బాకీ ఉండడంతో బ్యాంకు అధికారులు హెూటల్ భవనాన్ని వేలం ద్వారా విక్రయించేందుకు సన్నద్ధమయ్యారు. ఈ తరుణంలో అన్వర్, బాసిత్ కుటుంబ సభ్యులు శంషాబాద్ లోని 435 గజాల స్థలంలో ఉన్న రెయిన్ బో టవర్స్ హెూటల్ భవనాన్ని విక్రయించడానికి గాను 2019 ఆగస్టు మాసంలో పత్రికా ప్రకటన జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆస్తివిక్రయానికి సంబంధించి పత్రిక ద్వారా విషయం తెలుసుకున్న ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగి సీవీబి చారీ మరికొందరితో కలిసి అన్వర్, బాసిత్ నుండి డబ్బులు చెల్లించి 2019 ఆగస్టు 22వ తేదీన అట్టి భవనాన్ని కొనుగోలు చేయడం జరిగిందని సీఐ బాలరాజు వెల్లడించారు. ఈ మేరకు కొనుగోలు చేసిన భవనాన్ని సీవీబీ చారీ తో పాటు సి అరుణ, సివి వెంకటేష్, సివి నవీన్ కుమార్, పి సరిత కలిసి జాయింట్ వెంచర్ గా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో తాము కొనుగోలు చేసిన భవనాన్ని రెయిన్ బో హెూటల్ టవర్స్ యజమానుల్లో ఒకరైన అన్వర్ అద్దెకు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు గడిచిన కొంతకాలంగా అన్వర్ కుటుంబ సభ్యులు తమకు అద్దె చెల్లిస్తున్నప్పటికీ ఉన్నట్లుండి ఇటీవల గత కొన్ని నెలలుగా అన్వర్ సోదరుడైన బాసిత్ కుటుంబ సభ్యులు హెూటల్ భవనాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారని సీఐ బాలరాజు, బాధితుడు చారీ మీడియాకు వెల్లడించారు. ఈ విషయంపై తాను అన్వర్ సోదరుడైన భాసిత్ ను సంప్రదించి అద్దె కోసం ప్రశ్నించగా భవనం తమదని, భవనం మాది అయినప్పుడు మీకు అద్దె ఎందుకు చెల్లించాలి అంటూ వాదనకు దిగారని బాధితుడు చారీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తమకు సకాలంలో అద్దె చెల్లించని కారణంగా హెూటల్ భవనాన్ని ఖాళీ చేయాలని తాను సూచించగా రెయిన్ బో హెూటల్ నిర్వాహకులు భవనాన్ని ఖాళీ చేయకుండా తమను అకారణంగా వేధిస్తున్నారని చారీ మీడియా ముందు తన గోడు వెళ్ళబోసుకున్నారు. కొనుగోలు చేసిన భవనాన్ని అద్దెకు ఇచ్చిన పాపానికి హెూటల్ నిర్వాహకులు భవనమే తమదంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని బాధితుడు చారీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బాసిత్, షోహెబ్ పై కేసు నమోదు- సిఐ బాలరాజు చారీ అతని స్నేహితుల నుండి హెూటల్ భవనాన్ని అద్దెకు తీసుకొని మోసం చేసిన రెయిన్ బో టవర్స్ హెూటల్ నిర్వాకులు బాసిత్ తో పాటు షోహెబ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలరాజు వివరించారు.

# మోడీ పాలన రాజ్యాంగ వ్యవస్థకే ప్రమాదకరం - కాంగ్రెస్ ఇంచార్జ్ వినోద్ కుమార్-

- శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ ఆధ్వర్యంలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 21నగరనిజం (ప్రతినిధి):నరేంద్ర మోడీ పాలన భారత రాజ్యాంగ వ్యవస్థకు ప్రమాదకరంగా మారిందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, రాజేంద్రనగర్, మహేశ్వరం నియోజకవర్గాల కన్వీనర్ ఎస్ వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ వ్యవస్థను కాపాడుకోవడానికి ప్రజలంతా స్వచ్ఛంద పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సోమవారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పిల్లన గ్రోవిల సంజయ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ కార్యక్రమానికి పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్ వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ ప్రత్యేక ఆహ్వానితుడుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహంతో పాటు మహాత్ముడి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాల తో పాటు భారత రాజ్యాంగం పుస్తకాలను చేతిలో పట్టుకొని శంషాబాద్ లోని వివిధ బస్తీల్లో పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రాజ్యాంగ విలువలను తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడింది కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ వినోద్ కుమార్.... నరేంద్ర మోడీ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో దుమ్మెత్తి పోసారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ సవరణ పేరుతో మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని వినోద్ కుమార్ విమర్శించారు. అధిష్టానం ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా లోని రాజేంద్రనగర్ నియోజకవర్గం లో నిర్వహిస్తున్న జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని చెప్పారు. మరోవైపు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చేస్తున్న కృషి మరువలేనిదని వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, మైలారం సులోచన, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, ఉపాధ్యక్షుడు బంగారం కుమార్, సీనియర్ కాంగ్రెస్ నేతలు బొబ్బిలి శేఖర్ ముదిరాజ్, మహమ్మద్ అక్రమ్ ఖాన్, రమేష్, బొబ్బిలి ఉమామహేశ్వర్ ముదిరాజ్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- 61 దరఖాస్తుల స్వీకరణ
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ బ్యూరో /నగర నిజం, 21 ఏప్రిల్ 202సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధరణి సమస్యలు -25పింఛన్లు 04, ఇందిరమ్మ ఇండ్లు 03,ఇతర సమస్యలు 29 మొత్తం 61 దరఖాస్తులు స్వీకరించడమైనది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇద్దరు పిల్లలతో వాగులో దూకిన తల్లి...


- తల్లిని రక్షించిన స్థానికులు..
- ఇద్దరు పిల్లలు మృతి...



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్: బ్రతుకు భారమై ఇద్దరు పిల్లలతో తల్లి వాగులో దూకిన ఘటన తూప్రాన్ లో చోటు చేసుకుంది వివరాల ప్రకారం మాసాయిపేట కి చేందిన వడ్డేపల్లి మమత ఇద్దరు పిల్లలు పూజిత 7 తేజస్విని 5 తో కలిసి వాగులో దూకింది.గమనించిన స్థానికులు ఆమెను బయటకు లాగగా ఇద్దరు పిల్లలు చనిపోయారు .మమత భర్త చనిపోవడంతో ఇద్దరి పిల్లలతో కలిసి తల్లిగారి ఇంటివద్దే ఉంటుంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్న దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# ఘనంగా కిష్టమ్మ విఠల్ నాయక్ దంపతుల వివాహ సిల్వర్ జూబ్లీ వేడుకలు..

- శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి..



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 21:::వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో కిష్టమ్మ విఠల్ నాయక్ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్, వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి, దంపతుల వివాహ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆయన అభిమానులు, కుటుంబికూలు, శ్రేయోభిలాషులు, స్నేహితుల మధ్యన వివాహ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్బంగా వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిదంగా తెలంగాణ మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి వివాహ సిల్వర్ జూబ్లీ వేడుకలు సందర్బంగా కిష్టమ్మ విఠల్ నాయక్ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లవకుశ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య జాతీయ వైస్ చైర్మన్‌గా నంబూరి విజయ శ్రీ చౌదరి ఎన్నిక



ఎల్బీనగర్/నగర నిజం : లవకుశ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య జాతీయ వైస్ చైర్మన్ గా నంబూరి విజయ శ్రీ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఎల్బీనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనకి ఈ బాధ్యతను అప్పగించిన అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర అధ్యక్షులు శ్రీశ్రీ మహంతి నిత్య గోపాల్ దాస్ మహారాజ్ కిప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీ రాములవారి సేవలు చేసుకునేందుకు ఈ బాధ్యత నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ ట్రస్ట్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శ్రీరాముడికి సంబంధించిన అన్ని కార్యకలాపాలు శోభాయాత్ర, పట్టాభిషేకం, కళ్యాణం పెద్ద ఎత్తున నిర్వర్తిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.. అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో లవకుశ జన్మభూమి తీర్థ క్షేత్రం ట్రస్ట్ సేవలు అందిస్తుందని అన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE